అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి

శనివారం 29 ఏప్రిల్ 2023

కమీషన్ వద్దు.. వేతనం ముద్దు

సమావేశానికి తరలిన రేషన్‌డీలర్‌లు

నవతెలంగాణ-రామారెడ్డి/తాడ్వాయి

ఉమ్మడి జిల్లాల రేషన్ డీలర్ల సమావేశానికి శుక్రవారం రామారెడ్డి రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేషన్ డీలర్ల సంక్షేమం కోసం కమీషన్ వద్దు, వేతనం ముద్దని నిదానంతో, రేషన్ డీలర్ల హక్కుల సాధన కోసం, నిజామాబాద్‌లో జరిగే సమావేశానికి తరలివెళ్లినట్టు మండల సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. జొన్నల సంతోష్, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శంకర్, శెట్టి రాజు, ప్రశాంత్, తదితరులు తరలివెళ్లారు.


సమావేశానికి హాజరైన కామారెడ్డిజిల్లా డీలర్‌లు

బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నవీపేట్

పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగేపూర్ శివారులో మోటార్ బైక్ పై నుండి పడి పెద్ద గంగాధర్ (37) మృతి చెందినట్లు ఎస్సై రాజారెడ్డి శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బాసర గ్రామానికి చెందిన పెద్ద గంగారం ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ తాను పనిచేస్తున్న హార్వెస్టర్ నాగేపూర్ గ్రామంలో గత పది రోజుల నుండి వరి కోతలు చేస్తుండగా శుక్రవారం హార్వెస్టర్‌పై పనిచేసే వారికోసం కోసం నవీపేట్‌కు వచ్చి తిరిగి భోజనం తీసుకు వెళ్తుండగా నాగేపూర్ శివారులో అకస్మాత్తుగా కుక్క అడ్డు రావడంతో తప్పించేం దుకు ప్రయత్నం చేయగా అదుపుతప్పి రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం మేరకు ఎస్సై రాజారెడ్డి కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసు పత్రికి తరలించారు. మృతుడి తల్లి రుక్మాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు కలరు.

పారదర్శకంగా గొర్రెల కొనుగోలు

- అధికారులతో కలెక్టర్ సమీక్ష


సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

పారదర్శకంగా గొర్రెల కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటీల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా స్థాయిలో గొర్రెల కొనుగోలు బృందం అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గొర్రెల పెంపకం అభివృద్ధి పథకం కింద రెండో విడత గొర్రెల కొనుగోలులో ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా అధికారులు చూడాలన్నారు. లబ్ధిదారులకు నచ్చిన గొర్రెలను కొనుగోలు చేయాలని చెప్పారు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్, కర్ణాటకలోని తుంకూర్ చిత్రదుర్గ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు, ప్రకాశం జిల్లాలలో గొర్రెలను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. గొర్రెల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా పశు వైద్యాధికారి దేవేందర్ అధికారులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ భరత్ కుమార్, జిల్లా అధికారులు వెంకటేశ్వర్లు, దయానంద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రహదారి భద్రత.. అందరి బాధ్యత

రహదారి భద్రత నియమాలు పాటించడం అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లో శుక్రవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే స్థలాల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి అక్కడ జరిగిన ప్రమాదాల్లో గత ఏడాదిగా మృతి చెందిన వారి సంఖ్యను తెలియజేయాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్లో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సి పి ఆర్ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై జాతీయ రహదారి పక్కన ఉన్న గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. ద్విచక్ర వాహనాలు అతివేగంగా నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించా మని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రోడ్డుపై ఉన్న వేగ పరిమితికి అను గుణంగా వాహనాలు నడిపి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ప్రజల ను కోరారు. సమావేశంలో జిల్లా రవాణా అధికారిని వాణి, జాతీయ రహదారి అధికారులు, ఆర్ అండ్ బి, మున్సిపల్, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొలకెత్తిన ధాన్యం

- నారుమడులను తలపిస్తున్న కల్లాలు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి తడుస్తుం డటంతో ధాన్యానికి మొలకలు వచ్చాయి. సంచులల్లో నింపి పెట్టిన ధాన్యం బూజు పడుతుం డగా.. పలు చోట్ల బస్తాల్లోనే ధాన్యానికి మొలకలు వచ్చాయి. కల్లాలు సైతం నారుమడులను తలపిస్తుండటతో రైతులు మనోవే దనకు గురవుతూ కంటతడి పెట్టుకుంటున్నారు. ఎంతో శ్రమకోర్చి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేస్తే.. తమ ఆరు నెలల రెక్కల కష్టం.. వర్షార్పణమైందని బోరున విలపిస్తున్నారు.

కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ పరిధిలోని నసురు ల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ మండలాల్లో గత మంగళవారం నుంచి కురుస్తున్న వడగండ్ల వానకు ధాన్యం తడిసి మొలకెత్తాయి. దుర్కి, మిర్జాపూర్, నసురుల్లాబాద్, మైలారం, సంగెం, అంకోల్, తదితర కొనుగోలు కేంద్రాలలో ఇదే పరిస్థితి నెలకొంది. దుర్కి గ్రామానికి చెందిన సూరి అనే రైతు మూడు ఎకరాల వరి పంట వడగండ్ల వానతో పూర్తిగా తడిసిపోయి ధాన్యం మొలికెత్తడంతో భార్య భర్తలు కన్నీరు మున్నీరయ్యారు. ముఖ్యంగా రైతులు ధాన్యం తడవకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకున్న ప్పటికీ ఫలితాలు లేకుండా పోయాయి. ప్రతిరోజు కూలీలను పిలి పించుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు వస్తున్న ఎండకు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడం, తిరిగి సాయం త్రం వేళలో ఒకే దగ్గరికి చేర్చి తడవకుండా పట్టాలు కప్పుతున్నప్పటికీ నీటి నిలువలతో వరి ధాన్యం మొలకెత్తుతోంది. ముఖ్యంగా ఇలాంటి పనులు చేయడానికి కూలీల డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఒక్కొక్క కూలికి ప్రతిరోజు రూ.5 వందలు మొదలుకొని వెయ్యి రూపాయల వరకు చెల్లించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.


మొలకలు వచ్చిన ధాన్యం చూపుతున్న రైతులు


కుప్పలపై టార్పాలిన్ కప్పుకున్న రైతులు

పెద్దకొడప్‌గల్ : మండలంలోని శివపూర్ గ్రామ శివారులో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరి పంట నీట మునిగింది. ఆరు కాలాలు కష్టపడి పండించిన వరి పంట కురిసిన భారీ వర్షానికి ఒక్క రాత్రిలోనే పండించిన పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం రైతు తన వెంట కూలీలతో వరి పంటను కోసి కుప్పలు వేసి సాయంత్రం ఇంటి కి వచ్చారు. కానీ రాత్రి కురిసిన వర్షానికి రైతుల పాలిట శాపంగా మారిందని చెప్పవచ్చు. శుక్రవారం ఉదయం పెద్ద వర్షం మొదలు కావడంతో రైతులు పంట పొలానికి వెళ్లి చూడగా వరి ధాన్యం కుప్పలు మొత్తం నీట మునిగి పోవడంతో ఏమి చెయ్యాలో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రభుత్వాల ప్రోత్సాహం

- ఫుడ్ ప్రాసెసింగ్ మెషినరీ ప్రదర్శనలో అధికారులు వెల్లడి


యంత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తున్నాయని జిల్లా అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం - తయారీ సంస్థలు క్రమబద్ధీకరణ కింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం ప్రభుత్వాలు వివిధ పథకాల కింద అందిస్తున్న తోడ్పాటు అందిపుచ్చుకోవాలని సూచించారు. బ్యాంకుల నుండి సబ్సిడీతో కూడిన రుణ సదుపాయం పొందేందుకు కనీస అర్హతలు, విధివిధానాల గురించి తెలియజేశారు. సూక్ష్మ పరిశ్రమల స్థాపన కోసం ఉపయుక్తంగా నిలిచే అధునాతన యంత్ర పరికరాల గురించి ఈ ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా వివరించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ చందర్ మాట్లా డుతూ, వ్యవసాయ ఆధారిత ప్రాంతమైనందున నిజామాబాద్ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా దేశంలోనే అత్యధికంగా జిల్లాలో పసుపు పంటను సాగు చేస్తారని, ఈ నేపథ్యంలో పసుపు ఆధారిత యూనిట్లను నెలకొల్పేందుకు ఔత్సాహికులు ముందుకు రావాలని సూచించారు. అర్హులైన వారికి ప్రభుత్వం 35 శాతం సబ్సిడీతో కూడిన రుణాన్ని మంజూరు చేస్తుందన్నారు. ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల కింద తోడ్పాటును అందిస్తున్నాయని సూచించారు. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని పరిశ్రమలను విరివిగా ఏర్పాటు చేసినట్లయితే అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రజలకు కూడా ఆహార ఉత్పత్తులు వారి అవసరాలకు సరిపడా అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ సమ్మయ్య, మెప్మా పీడీ రాములు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి తిరుమల ప్రసాద్, నాబార్డు డీజీఎం నాగేష్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటామని చెప్పి మాట తప్పితే ఊరుకోం

- వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు


మాట్లాడుతున్న కొత్త నర్సింలు

నవతెలంగాణ-భిక్కనూర్

అకాల వర్షం, వడగండ్ల వర్షాలకు వందల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చేతికొచ్చిన వరి పంట మొత్తం ధ్వంసం అయిందని వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు అన్నారు. తిప్పాపూర్ గ్రామంలో అధికారులు పర్యటించి వివరాలు సేకరించినప్పటికీ ఇప్పటివరకు నష్టపరిహారం అందియ్యలేదని ఇప్పుడు కూడా అలాగే జరిగితే ఊరుకోమని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేంతవరకు ఉద్యమిస్తామని మాట మారిస్తే రైతులతో కలిసి రోడ్లు దిగ్బంధించి కలెక్టర్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో రైతులు చైతన్యవంతంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్‌రాజ్, సిద్ధ రాములు, నర్సింలు, లక్ష్మీ స్వరూప, కవిత, రాధా, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యమూ కొనాలి

- పలు చోట్ల రైతుల ధర్నా

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ రూరల్ తిర్మన్‌పల్లి గ్రామస్తులు ఆకుల కొండూర్ చౌరస్తా వద్ద శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆరుగాలం పండించిన వరి పంట వర్షానికి పూర్తిగా తడిసిపోయిదని రైస్ మిల్లు వారు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తేమ వుందని పదే పదే తమను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు తీసుకొని సాగు చేశామని ధాన్యం కొనుగోలు చేయకపోవతే తమ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని రైతులు వాపో యారు. తడిచిన ధాన్యం సైతం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

కౌలు చేసిన రైతులు చాలా వరకు పెట్టుబడి పెట్టామని మా ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే మా కుటుంబాలు రోడ్డున పడతాయని వెంటనే తమ ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కడత లేకుండా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు తమ అవేదని వ్యకం చేశారు. రైతులు రాస్తారోకో చేపట్టడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపో యాయి. రూరల్ ఎస్ఐ లింబాద్రి, మండల వ్యవసాయాధికారి, ఏవో, ఆర్ఐ వచ్చి రైతులను సము దాయించారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

భీంగల్ : పట్టణకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ప్రదాన రోడ్డుపై రైతులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలలో తూకం ఆలస్యంగా చేయడంతో ఇటీవల కురిసిన ఆకాల వర్షాలవల్ల ధాన్యం తడిసి నీటిపాలు అవుతన్న ఏ ఒక్క అధికారి పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ రాజ్‌భరత్‌రెడ్డి వచ్చి రైతులను సముదాయించే ప్రయత్నం చేయగా చేసిన వారు బీష్మించుకూర్చున్నారు. చివరకు సొసైటీ అధికారులు వచ్చి హామీనివ్వడంతో విరమించారు.


రోడ్డుపై ధాన్యం పోసి రాస్తారోకో చేపట్టి నినాదాలు చేస్తున్న కలెక్టర్

లిఫ్ట్ మిల్లర్ కార్మికులకు పని భద్రత కల్పించాలి

- బిల్డింగ్ కార్మికులపై బిల్డర్ల దౌర్జన్యం ఆపాలి
- బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కోటాంరాజు డిమాండ్

నవతెలంగాణ-కామారెడ్డి డెస్క్

లిఫ్ట్ మిల్లర్ కార్మికులకు పని భద్రత కల్పించాలని, బిల్డింగ్ కార్మికులపై బిల్డర్ల దౌర్జన్యం ఆపాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి కోటాంరాజు డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం లిఫ్ట్ మిల్లర్ అసోసియేషన్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గంజి నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి లేబర్ ఆఫీసర్‌కు కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు. బిల్డింగ్ వర్కర్స్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కోటాంరాజు, జిల్లా అధ్యక్షుడు వెంకట్‌గౌడ్ హాజరై మాట్లాడారు. కామారెడ్డి జిల్లా పరిధిలో లిఫ్ట్ మిల్లర్లు 150 పైగా ఉన్నాయని ఒక్కొక్క మిల్లర్ కింద సుమారుగా 20 నుండి 30 మంది కార్మికుల పని చేస్తున్నారని అలాంటి కార్మికులు మిల్లర్ కార్మికులు తన కడుపు నింపుకోవడం కోసం చార్జీ లు పెంచినందుకు స్లాబ్ రేటు ఒక ఫీట్‌కు ఆరు రూపాయలు ఉన్న రేటును ఏడు రూపాయలు అంటే ఒక్క రూపాయి పెంచినం దుకు కామారెడ్డిలో ఉన్న కొంతమంది బిల్డర్స్ డబ్బు, రాజకీయ అండదం డలతో మా మిల్లర్లను పక్కకు పెట్టి ఉత్తరప్రదేశ్ నుంచి మహారాష్ట్ర నుండి మిల్లర్లను తీసుకొస్తామని వారిచే పని చేయించు కుంటామని బెదిరిస్తు న్నారని అన్నారు. బిల్డర్స్ 250 నుండి 320 రూపాయలు అంటే 70 రూపాయలు పెంచుకు న్నారు కానీ మిల్లర్ కార్మికులకు మాత్రం ఇవ్వమంటే ఇవ్వడం లేదని తెలిపారు. సుమారుగా 8000 బిల్డింగ్ వర్కర్స్‌కు మిల్లర్ కార్మికులకు బిల్డర్స్ కూలీ రేట్లు ఇవ్వక కార్మికుల పొట్ట గొడుతున్నారని అన్నారు. వాళ్లు కోట్ల రూపాయలు సంపాదిస్తుండగా పనికి తగ్గ కూలీ అడుగుతే ఇతర రాష్ట్రాల నుండి మిల్లర్లను తీసుకొస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. కామారెడ్డిలో ఉన్న బిల్డర్లు అలాంటి ప్రయత్నాలు చేయొద్దని లేదా బిల్డర్లు డబ్బులు ఉన్నాయని ఇష్టం వచ్చినట్లు చేస్తే కార్మికులు చూస్తూ ఊరుకోమని వేరే రాష్ట్రాల నుంచి గాని వేరే ప్రాంతాల నుంచి గాని ఎలాంటి మిల్లర్లు వచ్చిన పని జరగనివ్వమని హెచ్చరించారు. మేస్త్రీలు కామారెడ్డి ప్రాంతంలో 150 మంది ఉంటారని వారు ఇప్పటి వరకు కోట్ల రూపాయలు లాభాలను సంపాదించి ఈరోజు మిల్లర్ లను పక్కకు పెట్టి వారి లాభాల కోసం వారు ఎంతైనా రేటు పెంచుకుంటున్నారని మిల్లర్లు వాళ్ళ కింద పనిచేసే కార్మికులు ఒక రూపాయించుకుంటే కక్ష సాధింపు చర్యలతో రాజకీయాల అండదండలతో కార్మికుల పొట్టలు కొడుతున్నారని ఇలాంటి మానుకోవాలని అన్నారు. మిల్లర్స్ పెంచుకున్న ఒక రూపాయి ఒప్పుకోవాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట్‌గౌడ్‌తో పాటు వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విడగొట్టి సాయిలు, రాష్ట్ర కార్యదర్శి విఘ్నేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, శ్రీను లిఫ్ట్ మిల్లర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉస్మాన్, అధ్యక్షులు సుదర్శన్ ఉపాధ్యక్షులు ప్రభాకర్, చంద్రం, ప్రధాన కార్యదర్శి బాల నర్సు ప్రభాకర్ రాజు, రమేష్, మధు, భూమయ్య, చంద్రం, లింగం పాల్గొన్నారు.



ర్యాలీ చేపట్టిన కార్మికులు, సీఐటీయూ నాయకులు

స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల కోసం గ్రామపంచాయతీలు పోటీపడాలి

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

స్వచ్ఛ సర్వేక్షన్ జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డుల కోసం అన్ని గ్రామ పంచాయతీలు పోటీపడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం స్వచ్ఛభారత్ మిషన్, రిలయన్స్ ఫౌండేషన్ స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ 2023పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కలెక్టర్ మాట్లాడారు. జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డు కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి ఒక్క నిమిషం వీడియో క్లిప్ తో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మే ఒకటి నుంచి 31 వరకు గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్తను వేరుచేసి ట్రాక్టర్ ద్వారా కాంపోస్టు షెడ్డు కు తరలించాలని సూచించారు. కాంపోస్ట్ షెడ్డులో సేంద్రియ ఎరువులు తయారుచేసి గ్రామంలోని రైతులకు విక్రయించి పంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలని పేర్కొన్నారు. పట్టణాల్లో ఉన్న సామూహిక మరుగుదొడ్లు ఉపయోగించే విధంగా చూడాల న్నారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, డిఆర్ డిఓ సాయన్న, జెడ్పి సీఈవో సాయ గౌడ్, డిపిఓ శ్రీనివాసరావు, ఎస్‌బిఎం కోఆర్డినేటర్ నారాయణ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి


నారాయణ

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని న్యావనంది గ్రామానికి చెందిన మామిడి కింది నారాయణ (60) అనే రైతు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. ఎస్సై నర్సింలు వివరాల ప్రకారం.. ఈ నెల 26న ఈదురుగాలులు, వడగండ్ల వర్షంతో న్యావనంది గ్రామంలో మృతుని పొలం పక్కన గల నర్సాగౌడ్ పొలంలో ఉన్న తాటిచెట్టు విరిగి విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. మూడురోజులుగా విద్యుత్ శాఖ సిబ్బంది పట్టించుకోలేదు. శుక్రవారం నారాయణ పొలం వద్దకు వెళ్లగా షాక్ తగిలి మృతి చెందాడు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా రైతు మృతి చెందాడని తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పంచ నామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా కేంద్రానికి తరలిం చినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

- అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-నవీపేట్

అప్పుల బాధతలతో కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో తరుచూ గొడవలు చోటుచేసుకుంటుండటంతో అప్పులు తీర్చే మార్గం లేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకున్న రైతు శుక్రవారం పరిస్థితి విషమించి మృతిచెందాడు. ఈ ఘటన నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఆశాజ్యోతి కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రాజారెడ్డి వివరాల ప్రకారం.. కొక్కెర శ్రీనివాస్(45) సాగు చేసుకుంటూ జీవించేవాడు. అప్పుల బాధ భరించలేక ఇంట్లో తరచూ గొడవలు జరిగేవి. దీంతో సోమవారం పురుగుల మందు సేవించగా.. మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కోసం మంగళవారం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. కుమారుడు ఆవేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పదిమందికి గాయాలు

- ఆటోను ఢీకొన్న బొలేరో


బోల్తా పడ్డ ఆటో..


గాయపడ్డ బాలుడు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచే సుకుంది. మాక్లూర్ ఎస్సై యాదగిరి గౌడ్ కథనం ప్రకారం నిజామాబాద్ నుండి నందిపేట్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం వేగంగా ఆటోను ఢీకొనడంతో ఆటో పల్టీ కొట్టింది. డొంకేశ్వర్ నుండి నిజామాబాదు పాసెంజర్ ఆటోలో ఉన్న పదిమందికి తీవ్ర గాయాలుయ్యాయి. అందులో మైమూద్ ఆటో డ్రైవర్ కుడి చేతు విరగగా, యాసిన్ బేగం తలకు గాయం అయింది. ఆమె కొడుకు రిజ్వాన్ (1) తలకు గాయం అయింది. సాజిత బేగంకు కుడి చేతు విరగగా, జ్యోతి నగర్ లో ఆటో ఎక్కిన చీటూరి మినా, మామిండ్ల శోభకు తీవ్ర గాయాలయ్యాయి. మాదాపూర్ లో ఆటో ఎక్కిన ప్యాట్ల లక్ష్మి కి కుడికాలు విరిగింది. అలాగే నందిపేట్ లో ఆటో ఎక్కిన కుమ్మరి రజిని కి ఎడమ కాలు విరిగింది. కుమారుడు అంజి కుమార్ తలకు గాయాలయ్యాయి. మాక్లూర్‌లో ఆటో ఎక్కిన భరత్ రావు కు చేతుకు, ముక్కుకు కుడి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. బోలేరో వాహనం డ్రైవర్ భాగద్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులకు సమాచారం అందడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు.

డయల్ యువర్ ఆర్టీసీకి 3 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

డయల్ యువర్ ఆర్టీసీకి మూడు ఫిర్యాదులు అందినట్టు అధికారులు తెలిపారు. నగరంలోని ఆర్మూర్ రోడ్ లో గల కంటేశ్వర్ బైపాస్ వద్ద బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. బాన్సువాడ రూట్‌లో బస్సుల సంఖ్య పెంచాలని, అదే విధంగా ఆర్మూర్ రూట్ లో డిస్టెన్స్ బోర్డులను రూట్ లలో ఏర్పాటు చేయాలని కోరారు. వీటి పైన ఆర్టీసీ ఆర్ఎం ఉషదేవి సానుకూలంగా స్పందిస్తూ పరిశీలిస్తామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ తహసీల్దార్ కార్యాలయంలోధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో సన్నాహక సమావేశం నిర్వహించినట్టు తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్ శుక్రవారం తెలిపారు. సమావేశంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, వర్షాలు తగ్గుముఖం పడితే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అదనంగా వాహనాలు అవసరమైతే వెంటనే తెలియపర్చాలని, అలాగే కొనుగోలుచేసిన ధాన్యాన్ని వీలైనంత తొందరగా రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. సమావేశంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జులు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

రోడ్లను పరిశీలించిన అధికారి

నవతెలంగాణ-ఆర్మూర్



ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి గారి సహకారంతో సుర్బిర్యాల్ నుండి జలాల్ పూర్, కోమన్ పల్లి గ్రామాలకు లింక్ రోడ్డు వేసేందుకు పంచాయతీరాజ్ ఏఈ నితీష్ శుక్రవారం అంచనా వ్యయం వేసేందుకు గ్రామానికి వచ్చి రోడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ సట్లపల్లి సవిత గణేష్, బీఆర్ఎస్ నాయకులు అశ్విన్‌రెడ్డి , సుధాకర్ రెడ్డి, పల్లె గంగారెడ్డి, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

కమిషన్ వద్దు.. గౌరవ వేతనం ఇవ్వండి

- సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెనే
- రేషన్ డీలర్ల జేఏసీ చైర్మన్ నాయకోటి రాజు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందించి, రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రేషన్ డీలర్ల జేఏసీ చైర్మన్ నాయకోటి రాజు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని బస్వ గార్డెన్‌లో జిల్లా అధ్యక్షుడు అతిమల నాగేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రేషన్ డీలర్ల జేఏసీ చైర్మన్ నాయకోటి రాజు, జేఏసీ కన్వీనర్ రవీందర్, వైస్ చైర్మన్ కన్వీనర్ బత్తుల రమేష్, రాష్ట్ర జేఏసీ కో కన్వీనర్ మల్లికార్జున్, బీఆర్ఎస్ నాయకులు దండు శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నాయికోటి రాజు మాట్లాడుతూ తమిళనాడు, కేరళలో రేషన్ డీలర్లకు అక్కడి ప్రభుత్వం గౌరవ వేతనం అందిస్తుందని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ఎందుకు ఇవ్వరు అని ప్రశ్నించారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లకు తక్కువ కమిషన్ ఇవ్వడంతో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ డీలర్లు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఐక్యత లోపించడంతోనే హక్కులు సాధించలేక పోతున్నామని, 2010లో రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందించాలంటూ అప్పటి సీఎం కు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ స్థానంలో వయస్సుతో సంబంధం లేకుండా గౌరవ వేతనం సాధించే వరకు పోరాటం ఆగదని అన్నారు. 21 డిమాండ్లతో ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశామని, ప్రజాపంపిణీ వ్యవస్థలో డీలర్లపాత్ర కీలకమని అన్నారు. రైస్ మిల్లర్లకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహాయ, సహకారాలు అందిస్తున్నా, రేషన్ డీలర్ల సమస్యలను ఎందుకు పరిష్కరిస్తలేరని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. లేకుంటే జూన్ 5 తర్వాత సమ్మె చేపడుతామని హెచ్చరించారు. గౌరవ వేతనం అందించే వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులను జిల్లా కార్యవర్గం, రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అతిమల నాగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టి పార్థసారథి, గౌరవ అధ్యక్షులు గంగా కిషన్, నవిపేట అధ్యక్షులు సత్యనారాయణ, కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ రావు, నాగం సురేందర్, పోల్కం గంగాకిషన్, శ్రీధర్, వజీర్, గౌరీ శెట్టి రాజన్న అర్బన్ మండల్ ప్రవీణ్ యాదవ్, విక్కీ, రూరల్ మండల్ రఘు జిల్లాలోని రేషన్ డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రేషన్‌డీలర్ల జేఏసీ చైర్మన్ నాయకోటి రాజు

ఆర్టీసీ కార్గో సర్వీస్ సెంటర్ ప్రారంభం



కార్గో సెంటర్‌ను ప్రారంభిస్తున్న అధికారి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలకేంద్రంలోని బస్టాండ్‌లో టీఎస్ ఆర్టీసీ కార్గో సర్వీస్ సెంటర్‌ను సంస్థ రీజనల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్. శంకర్‌గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మర్‌పల్లి బస్టాండులో మండల వాసుల సౌకర్యార్థం కార్గో సర్వీస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. దీని ద్వారా ఇతర ప్రాంతాల నుండి పార్సిల్స్ తెప్పించుకోవడం, ఇతర ప్రాంతాలకు పంపించడం వంటి సేవలు అందించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలు కార్గో సర్వీస్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్మూర్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్. వినోద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భాస్కర్

నవతెలంగాణ-సిరికొండ



అఖిల భారత రైతు కూలీ సంఘం ఏ ఐ కే ఎం ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం తాళ్ళ రామడుగు గ్రామానికి చెందిన బి. భాస్కర్‌ను ఎన్నుకున్నారు. ఈనెల 25,26,27తేదీల్లో భువనగిరి జిల్లా ఆలేరు లో జరిగిన 2వ రాష్ట్ర మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. భాస్కర్ 40సంవత్సరాల క్రితం రామడుగు గ్రామంనుంచి తన ఉద్యమ ప్రస్థానం మొదలు పెట్టారని, ఆర్మూర్ తాలుకా నాయకుడిగా, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రైతు కూలీ సంఘంలో పని చేశారు. తనని రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకత్వానికి, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

వర్షానికి తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ డివిజన్ వ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయిందని, దానిని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం బోధన్ ఆర్డీవో కార్యాలయంలో కార్యాలయ పాలనాధికారి ముంతాజుద్దీన్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షాలకు రైతుల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుల్తాన్ సాయిలు, గిర్మయ్య, రవి ఉన్నారు.

జీజీహెచ్‌కు 45 వీల్‌చైర్స్



అందజేసిన వీల్‌చైర్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జనరల్ ఆస్పత్రిలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో 50 చక్రాల కుర్చీలను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిజామాబాద్‌కి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ వారు రోగులకోసం 50 వీల్ చైర్స్ అందిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అభినందించారు. విశిష్ట అతిథి నగర మేయర్ దండు కిరణ్ మాట్లాడుతూ.. రోటరీ సంస్థ ఎప్పుడు ఏది అవసరం వచ్చినా గాని త్వరితగతిన తమ తోచిన విధంగా సహాయం అందిస్తుందని అన్నారు. రోటరీ క్లబ్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఆకుల విశాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి భవిష్యత్తులో ఇంకా అవసరమైన సౌకర్యాలను కల్పించ డానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ.. వీల్ చైర్లను అందజేసిన రోటరీ క్లబ్ నిజా మాబాద్ వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి ఎం కిరణ్ కుమార్ , ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిర, సూపరిం టెండెంట్ మాట్లాడుతూ.. రోటరీ చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ డాక్టర్ హరి స్వామి, కమ్యూనిటీ డైరెక్టర్ శ్రీరామ్ సోని, సభ్యులు దర్శన్ సింగ్, శ్రీనివాస్ రావు, ఇందూరి శ్రీనివాస్, జ్ఞాన ప్రకాష్, డాక్టర్ నవీన్ మాలు, గోవింద్ జవహర్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ తీసువచ్చిన పథకాలన్నీ బీఆర్ఎస్‌కు లబ్దిచేకూర్చేవే

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-భీంగల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టే పథకాలన్నీ వారి పార్టీకి లబ్దిచేకూర్చేవి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని దోచుకుని అవినీతికి కేరాఫ్‌గా నిలుస్తున్నాడని విమర్శించారు. ప్రాజెక్టులు, చెరువుల మరమ్మత్తులు నేరుగా మంత్రులు, ఎమ్మెల్యేల అవినీకి కళ్యాణలక్ష్మి , సీఎంరిలీఫ్ ఫండ్, దళిత బంద్ లాంటి పథకాలు నాయకులు, కార్యకర్తల కోసం పెట్టినవని తెలిపారు. ఎమ్మెల్యేలు అవినీతి పాల్పడుతున్నారని నిన్నటి సభలో సీఎం కేసీఆర్ చెప్పకనే చెప్పారని, అలాంటి వారిపై ఏమి చర్యలు తీసుకుంటారో చూడాలన్నారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు పంట నష్ట అంచనావేసి వారికి నష్టపరిహరం వెంటనే అందజేయాలని అన్నారు. రుణమాఫీని ఏకకాలంలో చేయాలన్నారు. ఈసమావేశంలో మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, నాయకులు నర్సయ్య కుంట రమేష్, గోపాల్ నాయక్ నాగేంద్ర, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వంజరి కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు



నిధుల మంజూరు చెక్కును అందజేస్తున్న రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో వంజరి సంఘం భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేస్తున్నారని, దీనిలో భాగంగానే నిజామాబాద్ జిల్లా కళ్యాణ మండపం నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యక్షులు మాస్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని సంఘం ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. చదువుకు సహాయ సహకారాలు, వృద్ధులకు, కులస్తులకు పెన్షన్లను కూడా అందజేస్తూ సంఘం అండగా నిలుస్తుందని అన్నారు. పై చదువుల నిమిత్తం వివిధ జిల్లాల నుండి వచ్చే వంజరి కుల విద్యార్థులకు హైదరాబాద్‌లో హాస్టల్ సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. హాస్టల్ లో ఉండి చదువుకునేవారికి అవకాశాలు కల్పిస్తామని, ఈ నెల 30లోపు వారు తెలంగాణ రాష్ట్ర సంఘానికి సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వంజరి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాలేరు గడ్డం శ్రీనివాస్, మాయావార్ సాయిరాం, పేటేరు రాజు, గోపాల్ శ్రీనివాస్, రాష్ట్ర ట్రస్టు సభ్యులు మాస్టర్ శంకర్ తదితరులు పాల్గొని చెక్కును నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు భోనేకర్ భూమయ్యకు అందజేశారు.

గంజాయి సేవిస్తున్న ఐదుగురు పట్టివేత

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలో గంజాయి స్వీకరిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు చేయగా ఐదుగురు వ్యక్తులు పట్టుబడినట్లు ఎస్సై ముత్యంరాజ్ తెలిపారు. ఐదుగురు వ్యక్తుల నుండి గంజాయి స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. యువకులు అధికంగా గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆర్మూర్ ఏసీపీ ప్రభాకర్ అన్నారు. గాడిదల రాకేష్, దూది రవితేజ, మహమ్మద్ హర్షద్, తుపారం శశి శ్రీకర్, నలుగురితో పాటు మరో మైనర్ వ్యక్తి పట్టుబడినట్లు తెలిపారు . వీరి నుండి 500 గ్రాముల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పక్కా సమాచారం మేరకు దాడులు చేయగా ఐదుగురు పట్టుబడినట్లు ఏసిపి ప్రభాకర్ తెలిపారు. వీరుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. గంజాయి స్వీకరిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేయగా ఐదుగురు వ్యక్తులను పట్టుకోవడంలో సహకరించిన పోలీస్ సిబ్బందికి సిపి ద్వారా రివార్డ్ ఇప్పించడం జరుగు తుందని తెలిపారు.



వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ

నష్టపోయిన ప్రతి రైతు వివరాలను జాబితాలో పొందుపర్చాలి

ఏడిఏ కాంపాటి మల్లయ్య

నవతెలంగాణ-భీంగల్

ఇటీవల కురిసిన వడగండ్ల వానతో పంటనష్టం కలిగిన ప్రతి రైతు వివరాలను జాబితాలో పొందుపర్చాలని ఏడిఏ కాంపాటి మల్లయ్య మండల వ్యవసాయశాఖ అధికారులు ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పిప్రి గ్రామంలో నష్టపోయిన పంటలను పరిశీలించి నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేయించారు. అలాగే ప్రతి గ్రామంలో ఏఈఓలు క్షేత్రస్థాయిలో వెళ్లి ఎంతమేర పంట నష్టం జరిగిందో తెలుసుకొని జాబితాను తయారుచేయాలని ఏడిఏ తెలిపారు. నష్టపోయినవారి ఆధార్‌కార్డ్, పట్టాపాస్ పుస్తకం, బ్యాంకు అకౌంట్‌ల జిరాక్స్‌లు ఏఈఓలకు అందజేయాలని రైతులకు తెలిపారు. ఈయన వెంట ఏఓ సాయికృష్ణ, ఏఈఓ లక్‌పతి, రైతులు ఉన్నారు.

బీఆర్ఎస్ గెలిస్తేనే దేశానికి భవిష్యత్తు

- బీఆర్ఎస్ పాలన నచ్చడంవల్లే పార్టీలోకి వలసల వరద
- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-నందిపేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతినిత్యం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నడని, పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆర్మూర్ నియోజక వర్గానికి చెందిన బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున బీఆర్ఎస్ లో చేరారు. నికల్ పూర్ గ్రామ లిఫ్ట్ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకుడు జిలకర చిన్నయ్యతోపాటు వైస్ చైర్మన్ సాయిలు, లిఫ్ట్ డైరెక్టర్లు సుమన్, లంబడి గంగారాం, శాలచిన్న ముత్తెన్న, సుంకరి పెద్దచిన్నయ్య, పస్కా పెద్ద గంగాధర్, నాగరాజు, గొల్ల శ్రీకాంత్, తెనుగు చిన్న గంగారం, సంతోష్, బద్దం సాయిరెడ్డి గులాబి తీర్థం పుచ్చుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులమై తామంతా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు స్పష్టం చేశారు. వారికి జీవన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్ ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారికి తగిన గుర్తింపు కల్పిస్తామని, రెట్టింపు గౌరవం ఉంటుందని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. కార్య క్రమంలో నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్, నికల్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ వెల్మల్ రాజన్న, కేజీ సురేష్, బీ ఆర్ గంగాధర్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు

కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి : డీటీ రాజశేఖర్

నవతెలంగాణ-భీంగల్

కొనుగోలుకేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రసుత్తం అకాల వర్షాలు కురుస్తున్నందున కేంద్రాలవద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, అలాగే తూకం వేగాన్ని పెంచి వాటిని వెంటది వెంట రైస్‌మిల్లులకు పంపాలని తెలిపారు. ఈసమావేశంలో ఏపియం శ్రీనివాస్, భీంగల్, ముచ్కూర్ సొసైటీల సీఈఓ అశోక్‌గౌడ్, క్రాంతికుమార్, ఐకేపీ సీసీలు ఉన్నారు.

మహనీయుల సభ విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు

నవతెలంగాణ-బోధన్

ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30న బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని గౌరవాధ్యక్షులు పరిమి కోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం బోధన్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహనీయుల జయంతి సభకు బోధన్ డివిజన్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. రమాకాంత్ ఫంక్షన్ హాల్లో కార్యక్రమం ఏర్పాటుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు పాండు, ఈశ్వర్, భీమ్ రావు తదితరులు ఉన్నారు.

రాంపూర్, గోవింద్‌పేట్‌లో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని రాంపూర్‌లో కంటి వెలుగు శిబిరాలు శుక్రవారం సర్పంచ్ బంటు దయానంద్, ఉప సర్పంచ్ గంట గంగాధర్‌తో కలిసి పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ పూజరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. షాదుల్లా డీఓఏ నేత్ర వైద్య సహాయక నిపుణులు ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షలు అనంతరం ఉచితంగా కంటి అద్దాలు, మందులను అందజేస్తారన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంట గంగాధర్, మెడికల్ వైద్యాధికరిని డాక్టర్ పూజారెడ్డి, క్యాంప్ ఆఫీసర్ డాక్టరు సల్మాన్, ఎంపిటిసి నూతుపల్లి భూదేవి, కార్యదర్శి సాయి కృష్ణ, విడిసి అధ్యక్షులు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

మండలంలోని గోవింద్‌పేట్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ బండమీది జమున గంగాధర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. వార్డుల ప్రకారం కూపన్లు ఇవ్వడం జరిగిందని, దానిప్రకారం శిబిరానికి రావాలని, 14 రోజులపాటు కంటి వైద్య శిబిరం ఉంటుంది అని అన్నారు. అనంతరం పాత గ్రామపంచాయతీ భవనంలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి చదువుకోవాలని కార్యక్రమంలో డాక్టర్లు మానస, సుగుణమ్మ, సుశీల , కంటి వెలుగు బృందం, ఎంపీటీసీ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గంగాధర్, వార్డ్ మెంబర్లు గణేష్, భాస్కర్, సికిందర్, గ్రామ వి డి సి సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సుకన్య, మాజీ వైస్ ఎంపీపీ ఈ గంగాధర్, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



గోవింద్‌పేట్‌లో..



రాంపూర్‌లో..

మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



మాట్లాడుతున్న ఐసీడీఎస్ అధికారి నాగలక్ష్మి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ...బాల్య వివాహాలు అడ్డుకోవడం, బాల కార్మికులను లేకుండా చేయడం ,బాలలపై వేధింపులు జరగకుండా చూడడం ఈ కమిటీ ఉద్దేశ్యం అని అన్నారు. కమిటీకి అధ్యక్షులుగా ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, కార్యదర్శిగా ఎంపీడీఓ రాజేశం, కన్వీనర్‌గా సీడీపీఓ వ్యవహరిస్తారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్, ఎమ్మార్వో జనార్ధన్, ఎస్సై రాజు, ఎంఈఓల ఆంధ్రయ్యమెడికల్ ఆఫీసర్ ప్రసన్న ప్రియ, ఏపీఎం శ్యామ్, చైల్డ్ లైన్ సభ్యులు పాల్గొన్నారు.

దుప్పట్లు, వంట పాత్రలు పంపిణీ


వంటపాత్రలు, దుప్పట్లు అందజేత

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పలువురు పేద కుటుంబాల వారికి జుక్కల్ మండల ఐఆర్‌సిఎస్ ఆధ్వర్యంలో దుప్పట్లు, వంట పాత్రలు, టార్పాలిన్‌లను శుక్రవారం విండో చైర్మన్ నాగలగిద్దే శివానంద్ చేతుల మీదుగా పంపిణీ చేసినట్టు ఐఆర్‌సీఎస్ చైర్మన్ డోంగ్లే ఉమాకాంత్ తెలిపారు. ప్రజలకు అవసరాలను బట్టి చేతనైన కాడికి జుక్కల్ మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ముందుంటామని సేవా దృక్పథంతో శ్రీకారం చుట్టి ముందుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యుడు దస్తీరాం, మండల సబ్యులు ఆశోక్ సార్, బండు సార్, గోరఖ్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

నంబర్‌ప్లేట్ లేకుంటే వాహనాలు సీజ్ చేస్తాం

నవతెలంగాణ-గాంధారి

వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరిగితే వాటిని సీజ్ చేస్తామని ఎస్సై సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం ఉదయం బాన్సువాడ రోడ్డులో ఎస్సై సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనాల తనిఖీలు చేసే క్రమంలో నెంబర్ ప్లేట్ లేని ఎనిమిది ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనాలు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండడంతో పాటు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను వాహనాలకు కలిగి ఉండాలని అన్నారు. నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేసినా, నంబరును కనిపించకుండా చేసినా చీటింగ్ కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసు కుంటున్నామని ఆయన తెలిపారు. వాహనాల తనిఖీల లో గాంధారి పోలీస్ స్టేషన్ ఏఎస్సై గణేష్, కానిస్టేబుల్ లు బాలాజీ, గోరి, ప్రకాష్ పాల్గొన్నారు.

కొలతల్లో మోసాలకు పాల్పడితే చర్యలు


తక్కెడబాట్లపై రెన్యూవల్ ముద్రలు వేస్తున్న అధికారులు

నవతెలంగాణ-భిక్కనూర్

తూనికలు కొలతలలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని తూనికల కొలతల అధికారులు హెచ్చరించారు. జిల్లా తూనికల కొలతల అధికారి సుజత్ ఆలీ ఆదేశాల మేరకు భిక్కనూర్ పట్టణంలో శుక్రవారం కిరాణా వర్తక వ్యాపారుల వద్ద తూనికల కొలతలను పరిశీలించి, లైసెన్స్ ముగిసిన వారికి లైసెన్స్ రెన్యువల్ చేశారు. లైసెన్స్ లేకుండా తూనికలు కొలతల వేస్తున్న వారికి జరిమాను విధించినట్లు తెలిపారు. ప్రతి వ్యాపారీ సంవత్సరానికి ఒకసారి లైసెన్స్ ను రెన్యువల్ చేసుకోవాలని కిరాణా వ్యాపారస్తులకు సూచించినట్లు తెలిపారు. ఈ పరిశీలనలో తూనికల కొలతల అధికారులు రాణి, విజయ్, షరీఫ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జిజ్ఞాస రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


ఎంపికైన బిచ్కుంద డిగ్రీ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-బిచ్కుంద

ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యాసంస్థలలో సృజనాత్మకతను వెలికితీయడానికి ఏర్పాటుచేసిన జిజ్ఞాస కార్యక్రమానికి బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఇంగ్లీష్ విభాగం, కంప్యూటర్ సైన్స్ విభాగం నుండి ప్రాజెక్టులు ఎన్నిక జరిగాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రముఖర్జీ తెలిపారు. కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ ఇంగ్లీష్ విభాగంలో బాల్ రాజ్ ఆధ్వర్యంలో 'లర్నింగ్ ఇంగ్లీష్ యాస్ ఏ సెకండ్ లాంగ్వేజ్ ఇన్ ఇండియా' ఎన్నిక కాగా అశ్విని ఆధ్వర్యంలో 'డెవలప్మెంట్ ఆఫ్ ఇన్స్టిట్యూషనల్ యాప్ ఫర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ యూజింగ్ ఆండ్రాయిడ్ స్టూడియో' అనే ప్రాజెక్టు వర్క్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్టు తెలిపారు. రాష్ట్రస్థాయి ప్రాజెక్టులో భాగస్వాములయ్యే విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రముఖర్జీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిచ్కుందకు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఏమ్ చంద్రశేఖర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

యూత్ జోడో.. బూత్ జోడో


మాట్లాడుతున్న వడ్డెపల్లి సుభాశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఎల్లరెడ్డి

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమంపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నేషనల్ కోఆర్డినేటర్ తెలంగాణ ఇంచార్జ్ శ్రీనివాస్ పాల్గొని యూత్ కాంగ్రెస్ నాయకులకు యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం పై అవగాహన కల్పించారు.

విద్యుత్‌షాక్‌తో ఆవు మృత్యువాత

నవతెలంగాణ-లింగంపేట్


మృతిచెందిన ఆవు

లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో శుక్రవారం విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దూర్శెట్టి లక్ష్మయ్య ఆవు రోజువారి మాదిరిగానే శుక్రవారం ఉదయం మేత మేయడానికి వెళ్లింది. వ్యవసాయ క్షేత్రంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తున్న క్రమంలో విద్యుత్ వైరు తగిలి ఒక్కసారిగా విద్యుత్ షాక్ కొట్టడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారాన్ని విద్యుత్‌శాఖ అధికారులకు అందించగా విద్యుత్ శాఖ జేఎల్ఎం రాజు ఘటన స్థలానికి వెళ్లి పరిసరాలను పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులను పంపిస్తానని తెలిపాదు. బాధితుడు మాట్లాడుతూ ఆవు విలువ సుమారుగా 60 వేల పైన ఉంటుందని అన్నారు.

భూమికోసం అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఇచ్చిన పట్టాలకు.. ప్రభుత్వ అధికారులు భూమి చూపడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన చేపట్టారు. నసురుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ భూములకు హద్దులు చూపాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారంతో 33వ రోజుకు చేరుకున్నాయి. నెమ్లి గ్రామానికి చెందిన మత్స్యకారులకు ప్రభుత్వం గతంలో రెండు ఎకరాల 20 గుంటల భూమి పట్టాలిచ్చింది. పట్టాలు ఇచ్చిన సర్వే నంబర్‌లలో అధికారులు సర్వే చేసి హద్దులు చూపాల్సి ఉండగా.. పట్టించుకోకపోవడంతో రిలే దీక్షలు చేపట్టారు. 33 రోజులుగా తమ నిరసనను కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

పర్మినెంట్ చేయాలి

- జూనియర్ పంచాయతీ కార్మికుల సమ్మె షురూ
- మండల కేంద్రాల్లో ధర్నా.. రిలే దీక్షలు ప్రారంభం


గాంధారిలో నినాదాలు చేస్తున్న జేపీఎస్‌లు


లింగంపేట్‌లో రిలే దీక్షలో కూర్చున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-విలేకరులబృందం

నాలుగేండ్ల ప్రొబేషన్ కాలం పూర్తయినందున తమకు ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నుంచి సమ్మె ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టారు.

నసురుల్లాబాద్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని జీపీ కార్యదర్శులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. శుక్రవారం నసురుల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ మండలాల్లో అయా మండల పరిషత్ కార్యాలయం ఎదుట శాంతియుత నిరవధిక సమ్మెకు దిగారు. నసురుల్లాబాద్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మెలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం తాము గత నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శు లకు వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించి క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందడంలో ప్రధాన పాత్ర పోషించినందుకు మమ్మల్ని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటు న్నామని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కార్యదర్శులు ఉన్నారు.

భిక్కనూర్ : తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట శాంతియుత ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజేందర్, నరేందర్, చంద్రశేఖర్, సౌందర్య, మౌనిక, రామకృష్ణ, సౌజన్య, సుమలత, రేణుక తదితరులు పాల్గొన్నారు

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద జేపీఎస్‌లు ధర్నా చేపట్టారు. గడిచిన నాలుగు సంవత్సరాలు ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు. అదే విధంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్యదర్శులు అందరినీ జేపీఎస్‌లుగా ప్రమోట్ చేస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబేషన్ పిరియడ్‌లో భాగంగా పరిగణించి వారిని కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

దోమకొండ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు ధర్నా చేపట్టారు. ప్రభుత్వం స్పందించి తమను రెగ్యూలర్ చేసే వరకూ తమ ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాహుల్, శేఖర్, అంజి బాబు, అఖిల పాల్గొన్నారు.

జుక్కల్ : తమకు ఇచ్చిన మాటను సీఎం కేసీఆర్ నిలబెట్టుకోవాలని జేపీఎస్‌లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం అవరణలో తమ డిమాండ్లను నెరవేర్చా లని కోరుతూ రిలే దీక్ష ప్రారంభిం చారు. సమ్మెకు పలువురు సర్పంచ్‌లు మద్దతు తెలిపారు.

పిట్లం: పిట్లం మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేండ్ల ప్రొబేషనరీ కాలంతో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. మరో ఏడాది ప్రొబేషన్ కాలం పెంచినా విధులు చేపట్టినట్టు తెలిపారు. ప్రస్తుతం నాలుగేండ్లు పూర్తి చేసుకున్నా.. తమను రెగ్యూలర్ చేయలేదని తెలిలిపారు. ఈ నాలుగేండ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పథకం గ్రామాల్లో విజయవంతం చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రాజంపేట్: తమను రెగ్యులర్ చేయాలని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల పిలుపుమేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెను నిర్వహిం చారు. జీవో 317 వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తూ పరస్పర బదిలీలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్, అరుణ్, వంశీ, రామ్ నివాస్, దేవలక్ష్మి, గౌరీ, లక్ష్మీ ,నరేష్, రాజేశ్వర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జేపీఎస్‌లో సమ్మె చేపట్టారు.

తమ నాలుగేండ్ల కాలన్ని సర్వీసు గా గుర్తించి వెంటనే గ్రేడ్ 4 సెక్రెటరీగా రెగ్యూలర్ చేయాలని కోరారు.

సదాశివనగర్ :మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యలయం ముందు జూనియర్ కార్య దర్శులు శాంతి యుతంగా నిరవధిక సమ్మె చేపట్టారు.

లింగంపేట్ : లింగంపేట్ మండల్‌లో పంచాయతీ కార్యదర్శులు సమ్మెను స్థానిక మండల్ పరిషత్ ఆవరణలో శుక్రవారం ప్రారంభించారు. తమ డిమాండ్‌లు అమలు చేసే వరకూ శాంతియుతంగా సమ్మె చేపడతామని తెలిపారు.

రామారెడ్డి : అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్, జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్దీకరణ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని శుక్రవారం మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. రాష్ట్ర జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం పిలుపుమేరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మొదటిరోజు నిరాహార దీక్షను నిర్వహించారు. దీక్షలో కార్యదర్శులు అరవింద్ రెడ్డి, రాజేష్, నరేష్, రాములు, బాలరాజు, రవి, లావణ్య, స్రవంతి, స్వర్ణలత తదితరులు ఉన్నారు.


పిట్లం ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు..


సదాశివనగర్‌లో


పెద్దకొడప్‌గల్‌లో

నవయుగ శకానికి నాంది

- కేంద్ర మత్స్య, పశువర్ధక, డైయిరీ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల


కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న మధుర లంబాడా నాయకులు

నవతెలంగాణ-బిచ్కుంద

గత 10 సంవత్సరాల క్రితం భారతదేశాన్ని ప్రపంచ దేశాలు చిన్నచూపు చూసేవని, భారతదేశం అభివృద్ధి వైపు దూసుకుపోతూ కొత్త నవయుగ శకానికి నాంది పలికిందని నేడు అభివృద్ధి, దేశ ప్రజల ఆరోగ్యకరమైన నిర్ణయాలతో ముందుకు దూసుకుపోతున్నదనీ నేడు ప్రపంచ దేశాలు భారతదేశాన్ని ఆర్థిక, ఆరోగ్య కరమైన సహకారాల కోసం కోరుతున్నాయని కేంద్ర మత్స్య, పశువర్ధక, డైయిరీ శాఖమంత్రి పర్షోత్తం రూపాల అన్నారు. శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రంలోని బండాయప్పా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జహీరాబాద్ పార్లమెంట్ ప్రవాస్ యోజన జుక్కల్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతున్నదనీ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. ప్రస్తుతం బీసీలో ఉన్న మధుర లంబాడాలను ఎస్టీలుగా గుర్తించడానికి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఫసల్ బీమా ద్వారా ఆదుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమాను రాష్ట్రంలో అమలు చేయడం లేదని, ఫసల్ బీమాను అమలు చేస్తే రైతులకు ఇలాంటి సమయంలో నష్టపరిహారం లభించేది అన్నారు. అనంతరం మధుర లంబాడాలు సాంప్ర దాయ దుస్తులతో కేంద్ర మంత్రిని సన్మానించి తమను ఎస్టీలో కలపాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు సోమయప్ప స్వామి, కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణతార, కామారెడ్డి ఇంచార్జ్ జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి, జుక్కల్ నియోజకవర్గం కన్వీనర్ శ్రీధర్ వంతులు, నాయకులు శెట్టిపల్లి విష్ణు, శ్రీకాంత్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన కార్యవర్గం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందడి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు పైల్ల సంతోష్ రెడ్డి, కోశాధికారి లింగారెడ్డి, సెక్రెటరీ నాగర్తి రామ్ రెడ్డి, సహాయ కార్యదర్శి మద్ది కృష్టారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర్ పల్లి రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-భిక్కనూర్


మృతిచెందిన గంగరాజు

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గంగరాజు (38) శుక్రవారం ఉదయం బహిర్భూమికి గ్రామంలోని చెరువు వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు జారి చెరువులో పడిపోయాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి చనిపోయాడు. గమనించిన స్థానికులు కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

మే డే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్


మాట్లాడుతున్న మోతిరాంనాయక్

నవతెలంగాణ-గాంధారి

కార్మికుల పండుగ మే డే కార్యక్రమాన్ని జయప్రదం చేయలని సీపీఐ(ఎం) ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతిరామ్ నాయక్ అన్నారు. పార్టీ శాఖ ఉన్న కేంద్రాల్లో జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ ఆఫీసులో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఆనాడు పని గంటలు తగ్గించుకోవడం కోసం కార్మికులు, కర్షకులు కలిసి అమెరికాలోని చికాగో నగరంలో పెద్దఎత్తున ఉద్యమం జరిగింది. ఆ సమయంలో పోలీసులు కాల్పుల్లో కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. రక్తం ఏరులై పారింది. కార్మికుల పోరాటంతో పని గంటల విధానం అమల్లోకి వచ్చి వెట్టి చాకిరి నుంచి విముక్తి' పొందినట్టు తెలిపారు. తెలంగాణలో సైతం భూమికోసం భుక్తి కోసం జరిగిన పోరాటంలో ఎర్రజెండా అజేయంగా నిలబడిందని తెలిపారు.

ప్రస్తుతం దేశంలో మోడీ కార్మికులకు రైతులకు ఇబ్బందులు పాలు చేసే చట్టాలను తీసుకొస్తుందని అది ఇంప్లిమెంట్ చేయడం కోసం ప్రయత్నం జరుగుతుందని రైతుల వ్యతిరేకంగా ఉన్న నల్లచట్టాలు కార్మికులకు నాలుగు కోడ్‌లను రద్దు చేయడం కోసం కార్మికులు, కర్షకులు ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు కమ్మరి సాయిలు, లింగంపేట్ మండల నాయకులు సావిత్రి, మండల నాయకులు మొగులయ్య, తాడ్వాయి మండల నాయకులు గణేష్ మధు, శ్రీలత, మల్లేష్, రోజా, సరా కిషన్ రావు, ప్రకాష్, గేమిసింగ్ ,సాయిలు పోతంగల్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాలతోనే మద్దతు ధర


కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-సదాశివనగర్

రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించడం ద్వారానే మద్దతు ధర లభిస్తుందని ప్రజా ప్రతినిధులు అన్నారు. మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో శుక్రవారం ఎంపీపీ గైని అనసూయ, జెడ్పిటిసి కమిలి నరసింహులు తో కలిసి సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి కలిసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2060 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2040 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బోలిపెల్లి మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, రైతుబంధు అధ్యక్షులు ఏలేటి భూంరెడ్డి, ఏఈఓ శ్రీనివాస్ రెడ్డి, సీఈఓ బైరయ్య సొసైటీ డైరెక్టర్ లు రైతులు పాల్గొన్నారు.

మొగాలో ముగిసిన సప్త

నవతెలంగాణ-మద్నూర్

గ్రామాల్లో నిర్వహించే శివనామ సప్త కార్యక్రమాలు.. ప్రజలకు మంచి మార్గాన్ని చూపిస్తాయని మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ తెలిపారు. డోంగ్లి మండలంలోని మొగ గ్రామంలో శివనామ సప్త కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర్యకాంత్ పటేల్, ఆ గ్రామ సప్త నిర్వాహక గ్రామ పెద్దలు ఎంపీటీసీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు సన్మానం


చైర్మన్‌ను సన్మానిస్తున్న పలువురు ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-గాంధారి

దళిత రత్న అవార్డు పొందిన గాంధారి పీఏసీఎస్ చైర్మన్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎన్‌డీసీసీబి అండ్ ఐడిసిఎంఎస్ డైరెక్టర్ పెద్దబూరి సాయి కుమార్‌ను సదాశివనగర్, భూంపల్లి, జువ్వాడి, గ్రామల ప్రజాప్రతినిధులు శుక్రవారం సన్మానించారు. సదాశివనగర్ ఎంపీపీ అనుసూయ రమేష్, జడ్పీటీసీ కమిలి నర్సింలు, నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్ జువ్వడి బి ఆర్ ఎస్ అధ్యక్షుడు శ్యామ్ తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో గాంధారి జడ్పీటీసీ శంకర్ నాయక్ , గాంధారి సొసైటీ డైరెక్టర్ గాండ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


చెక్కు అందజేస్తున్న బాజిరెడ్డి జగన్

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని ఆరుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జిల్లా ప్రణాళిక సంఘం సభ్యుడు, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్ శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా జగన్ మాట్లాడుతూ... జిల్లాలో ఎక్కడ కూడా అందని విధంగా 20 కోట్ల రూపాయల సీఎంఆర్ రిలీఫ్ ఫండ్‌ను బాజిరెడ్డి గోవర్ధన్ నియోజకవర్గ ప్రజలకు అందించారన్నారు. ఎవ్వరికి హాస్పిటల్ ప్రాబ్లం ఉన్న తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో మోపాల్ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగం సతీష్ రెడ్డి , కెంపు భూమయ్య, తనకుర్దు సర్పంచ్ బుషన్, మోపాల్ ఎంపీటీసీ, ముట్టెన్న తదితులు పాల్గొన్నారు

పేద విద్యార్థికి నిత్యావసర సరుకులు అందించిన ఎన్ఆర్ఐ

నవతెలంగాణ- బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థిని చంద్రకళకు ఎన్ఆర్ఐ నాగేంద్ర శుక్రవారం నిత్యాసర సరుకులను అందించారు. విద్యార్థిని తల్లి అనారోగ్యంతో ఉన్నందున వారి పరిస్థితికి స్పందించి నిత్యాసర సరుకులు అందించినట్లు ఆయన తెలిపారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం కళావేదిక నిర్మాణం కోసం షెడ్డు నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సాయం చేస్తానని ఆయన ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. 6 నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు రెండు నెలలపాటు ఆన్లైన్ తరగతుల ఏర్పాటుకు సహకరిస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట ఐలవ్ మై శక్కర్ నగర్ ప్రతినిధి ప్రభావతి, హెచ్ ఎం రాజశ్వర శర్మ, ఉపాధ్యాయులు సుధాకర్ ఉన్నారు.

ఎకరానికి రూ.40 వేలు ఇవ్వాలి



మాట్లాడుతున్న ఆకుల పాపన్న

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అకాల వర్షాలకు వాడగడ్ల వానాలకు పంట నష్ట పోయిన రైతులకు ఎకరానికి 40 వేల రూపాయలు ఇవ్వాలని అకుల పాపయ్య అన్నారు. ఇటీవల జిల్లాలో కురిసిన వానలకు వడగండ్ల వర్షాలకు పంట నష్ట పోయిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, పంటలకు చేసిన అప్పులను రీషెడ్యూల్ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రం లో గల న్యూడేమోక్రాసి కార్యాలయం ఎన్ఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అయన మాట్లాడుతూ జిల్లాలో వరి, మొక్కజొన్న, సజ్జ, పసుపు, మామిడి తదితర పంటలు వర్షాలకు దెబ్బతిన్నాయని, ధాన్యం తడిసి ముద్దాయిందని, కొన్ని చోట్ల మొలకలు వచ్చాయని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద ఎకరానికి 10 వేలు ఇస్తానని కెసిఆర్ ప్రకటించిన అవి ఏమాత్రం సరిపోవన్నారు. 20 వేల రూపాయలు అందజేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం ఎకరానికి 20 వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలనీ అన్నారు. కౌలు రైతులకు కౌలు కార్డులు ఇచ్చి ప్రభుత్వ పథకాలు రైతు బంధు రైతు బీమా ఇవ్వాలని పాపయ్య అన్నారు. సమావేశంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, ప్రధాన కార్యదర్శి దేషెటి సాయరెడ్డి, శివకుమార్, మురళి, మోహన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నష్టపోకుండా

రైతులు జాగ్రత్త పడాలి

- **అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి**

నవతెలంగాణ కమ్మర్ పల్లి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

ఆకాల వర్షాలు కురుస్తున్నందున వర్షం వల్ల ధాన్యం తడిసి నష్టపోకుండా రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లాల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని నర్సాపూర్, కోనా సముందర్, కోనాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు తగు నిబంధనలు పాటించి మద్దతు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రం వద్ద కుప్పలు పోసిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. కేంద్రాల వద్ద సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో మాట్లాడిన ఆయన సంచులు, ధాన్యం సేకరణ, తేమశాతం తదితర అంశాలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సింహాచలం, తహసిల్దార్ సురేష్, కోన సముందర్ సింగిల్విండో చైర్మన్ సామా బాపురెడ్డి, సర్పంచ్ లు పెండే ప్రభాకర్, ఇంద్రాల రూప రాజేందర్, దయ్య దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం సిపిఐ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ బాబు మాట్లాడుతూ 27 రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలను చైతన్య పరిచి 2024 ఎన్నికలలో బీజేపీకి హటావో దేశ్‌కు బచావో నినాదంతో సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ పేరుతో ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికి 24 పార్టీలతో ప్రజాతంత్ర సెక్యులర్ లౌకిక పార్టీలతో కూటమి ఏర్పడి కులమత వైషమ్యాలతో విభజించి పాలిస్తున్న బిజెపి పార్టీ కులమతాలకు రాజకీయాలను కలుషితం చేస్తుందన్నారు. నిత్యావసర వస్తువులు పెట్రోలు, డీజిల్ ,వంట గ్యాస్ ధరలు పెంచి పేదలను కొట్టి కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా పంచిపెడుతుందని అన్నారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ముస్లింలకు రిజర్వేషన్ల రద్దు చేసి యస్సీ, యస్టీ లకు రిజర్వేషన్లు పెంచుతామని ఊకదంపుడు ప్రసంగం చేయడం సమంజసం కాదన్నారు. ఈకార్యక్రమంలో గౌస్ మొయిన్, నాగేశ్వర్రావు, సలీం, శంకర్, సాయిలు, శబ్బీర్, ఆహ్మద్ , మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజన సంఘం, సీఐటీయూ జిల్లా కమిటీ నుండి చక్రపాణి బహిష్కరణ

- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్**



మాట్లాడుతున్న నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

అక్రమాలకు, అవినీతికి పాల్పడినందున మధ్యాహ్న భోజన కార్మిక సంఘం, సిఐటియు జిల్లా కమిటీ నుండి చక్రపాణిని బహిష్కరిస్తున్నామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షురాలు చామంతి లక్ష్మి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 15, 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికుల నుండి వసూలు చేసిన, డబ్బుల వివరాలను ఎన్నిసార్లు అడిగినా చూపించకపోవడంతో జిల్లా కార్యదర్శిగా ఉన్న చక్రపాణిని సభ్యులు నిలదీశారన్నారు. ఎక్కడ తన అవినీతి అక్రమాలు బయటపడతాయోనని సమాధానం చెప్పుకోలేక కార్మికులను మోసం చేసి సిఐటియు నుండి బయటకు వెళ్లిన టీ చక్రపాణిని సంఘం నుండి తొలగించినట్లు జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ జమా ఖర్చులు అడిగిన వారిని దుర్భాషలాడటమే కాక, కార్మిక వ్యతిరేక విధానాలతో ఏకపక్ష నిర్ణయాలను అమలు చేశారన్నారు. అనేకమార్లు తన వైఖరిని మార్చుకోవాలని తెలిపినా మారకపోగా కార్మిక వ్యతిరేక విధానాలను పాల్పడ్డ చక్రపాణిని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడిగా బహిష్కరించినట్లు తెలిపారు. ఇకపైన సిఐటియు యూనియన్‌తో కానీ, మధ్యాహ్న భోజన కార్మిక సంఘంతో కానీ చక్రపాణికి ఎటువంటి సంబంధం లేదని అన్నారు. కార్మికుల నుండి వసూలు చేసిన డబ్బులను వెంటనే చెల్లించాలని. లేకుంటే కార్మికులతో ఆందోళన నిర్వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. సమావేశంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు సుజాత, సాయమ్మ, సహాయ కార్యదర్శి నిరంజన, లక్ష్మీ, పుష్ప, కొండ గంగాధర్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బ్లాక్ ప్లాంటేషన్‌కోసం మైక్రో ప్లాన్ సిద్ధం చేయాలి


బ్లాక్ ప్లాంటేషన్‌కోసం కెనాల్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-ఎడపల్లి

బ్లాక్ ప్లాంటేషన్‌కోసం మైక్రోప్లాన్‌ను సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మండలంలోని అలీసాగర్ సమీపంలో గల కెనాల్ ప్రదేశాలను శుక్రవారం పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బ్లాక్ ప్లాంటేషన్‌లో పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా పంచాయతీలకు ఆదాయం సమకూరేలా వాణిజ్యపరంగా లాభదాయకమైన, ఫలసాయం అందించే ప్రణాళికలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. వెదురు వంటి జాతులను మొక్కల పెంపకానికి ప్రోత్సహించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆకుల శేఖర్, ఎంపీడీవో గోపాలకృష్ణ, ఉపాధి హామీ ఏపీవో గంగారాం, టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతి, తానా కాలన్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ చిన్న రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు

- **రైతుబజార్ లబ్ధిదారులకు పంచుతామని సిద్ధం అవ్వడంతోనే**

నవతెలంగాణ -ఆర్మూర్

నిరూపయోగంగా ఉన్న రైతు బజార్, ఇండోర్ స్టేడియంలను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కోలా వెంకటేష్ మాట్లాడుతూ.. మూడు రోజుల క్రితం అంగడి బజారులో గల రైతు బజారు (కూరగాయలు మరియు మాంసపు విక్రయదారుల దుకాణ సముదాయం) నిర్మాణం పూర్తి అయి సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు అందించకపోవటంతో అలాగే ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తి అయి కూడ ప్రారంభం చేయకపోవటంతో ఈనెల 27 వరకు లబ్ధిదారులకు అందించి క్రయవిక్రయాలు మొదలు పెట్టకపోతే తామే అందిస్తామని చెప్పామన్నారు. అందులో భాగంగ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధం అవ్వగ పోలీసులు ఉదయం నాలుగు గంటల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేశారని తెలిపారు. కొందరు నాయకులు రైతు బజార్‌కు వెళ్తుండగా వారిని కూడా అరెస్ట్‌చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారని అన్నారు. లబ్ధిదారులకు అప్పచెప్పటానికి స్థానిక ఎమ్మెల్యే , మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గంకు ఉన్న ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. అందులో ఉన్న రహస్యం ఏమిటో లబ్ధిదారులకు కేటాయించడానికి అవుతున్న జాప్యానికి సమాధానం చెప్పాలని అన్నారు. అధికారులు మేల్కొని లబ్ధిదారులకు అందచేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో తమ పోరాటాన్ని ఆపలేరని, లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు విట్టం జీవన్, మీర్ మాజీద్, మందుల పోశెట్టి, రవికాంత్ రెడ్డి, మీసాల రవి, హబీబ్, ఉస్మాన్, బాల కిషన్,మెహబూబ్, బట్టు శంకర్, జూనైద్, పెద్ద పోశెట్టి, భగత్ , శ్రీకాంత్, పాషా, బబ్లు, దినేష్, ప్రవీణ్, రజక్, బండ ప్రసాద్, సూర్య రోహన్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

ఫోటోతో పేర్లు అందరివి పెట్టండి.

పంటలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్, మండలంలోని పిప్రీ, నూతన ఆలూరు మండలంలోని దేగాం, మచ్చర్ల తదితర గ్రామాల్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను శుక్రవారం తహసీల్దార్లు వేణు గోపాల్ గౌడ్, దత్తాద్రిలతో కలిసి పరిశీలించినట్టు వ్యవసాయ అధికారి హరికష్ణ తెలిపారు. నువ్వు పంట 675 ఎకరాలు నష్టపోయినట్లు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని, రైతులు ధాన్యాన్ని తాటి పత్రాలతో కప్పి ఉంచడం వలన వర్షాల నుండి కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పెర్కిట్ పిప్రి సొసైటీల చైర్మన్లు, పెంట భోజరెడ్డి, సోమ హేమంత్ రెడ్డి, ఏఈఓ వసుధం, పిప్రీ పీఏసీఎస్ సీఈఓ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన ఫెర్నాండేజ్ హాస్పిటల్ ఫౌండేషన్ ప్రతినిధులు.

నవతెలంగాణ-బోధన్

బోధన పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని శుక్రవారం కమిషనర్ ఆదేశాల మేరకు ఫెర్నాండేజ్ హాస్పిటల్ ఫౌండేషన్ ప్రతినిధులు సౌమ్య నీనా సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో డెలివరీల విధానంపై వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్లో సాధారణ ప్రసవాల నిర్వహణపై వైద్య సిబ్బందిని వారు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నిర్వహించిన ప్రసూతి సేవలు, హైరిస్క్ కేసుల మానిటరింగ్‌పై సందర్శించినట్లు వారు తెలిపారు. సాధారణ ప్రసవాలు పెంచాలని వైద్యులకు సూచించారు. వారి వెంట ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ శివశంకర్, ఉపవైద్యాధికారి డాక్టర్ విద్య సూపర్ వైజర్ నిర్మల వైద్య సిబ్బంది ఉన్నారు.

డబుల్ బెడ్ రూం, రేషన్ కార్డులు ఇవ్వాలి

- **ప్రజా పంథా ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా**

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


పేదలతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఇల్లు లేని పేదవాళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని,, ఇంటి స్థలం ఉన్నవారికి 10 లక్షలు, కొత్త రేషన్ కార్డు ఇవ్వాలని మండలం కేంద్రంలో ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి వి, ప్రభాకర్.. డివిజన్ కార్యదర్శి బి, దేవరం లు మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం . అర్హులైన పేద వాళ్ళందరికీ డబుల్ బెడ్రూంలు ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి కేంద్రం ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కలిపి పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డులు అప్లై చేసుకున్న వారికి ఇవ్వలన్నారు. లేకుంటే రానున్న రోజులలో పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్,, సబ్ డివిజన్ నాయకులు పుప్పలపల్లి సాయిలు, గంగాధర్, టి గంగాధర్, మనోహరాబాద్ రాజారాం, అనిల్ కుమార్, శంకర్, రాజన్న, దుర్గ ప్రసాద్, ప్రభాకర్, నజీర్, మనోజ్, పేదలు పాల్గొన్నారు.

ఒప్పందం ప్రకారం రైతులకు డబ్బులు చెల్లించా

నవతెలంగాణ-ఆర్మూర్



రైతుల వద్ద నుండి ఎంత పంట కొనుగోలు చేశానో అంతా ఒప్పందం ప్రకారం రైతులకు డబ్బులు చెల్లించినానని అంకాపూర్ గోదావరి సీడ్స్ యజమాని కునింటి మహిపాల్ రెడ్డి శుక్రవారం తెలిపారు. సీడ్‌వ్యాపారులందరూ ధర తగ్గించి ఎర్ర జొన్నలు కొనుగోలు చేసేందుకు నిర్ణయించుకోగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వద్దకు శని గరం సంతోష్ రెడ్డి, కీర్తిశేషులు ఆలూర్ గంగారెడ్డిలతో కలిసి అప్పటి కలెక్టర్ రామాంజనేయులు తనతో లిఖితపూర్వక ఒప్పందం చేయించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చాడని అన్నారు. రైతులకు మంచి ధర రావాలని ముందుకు రాగా కొందరు సీడ్ వ్యాపారులు కుట్ర పన్ని తెరవెనుక పాత్ర పోషించి రైతులను రెచ్చగొట్టి 2008లో తన ఇల్లును తగలబెట్టినారని తెలిపారు. రైతులు తనకు అండగా నిలవడంతో ప్రస్తుతం జిల్లా కోర్టులో క్లీన్ షీట్ ఇస్తూ తీర్పు తనకు అనుకూలంగా వచ్చిందని, గోదావరి సీడ్స్ ఎప్పుడు రైతుల పక్షాన్ని ఉంటుందని అన్నారు. తనకు రావలసిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరారు.

డిమాండ్లను నెరవేర్చాలి

- **ఐకేపీ వీవోఏలు**
- **ఏడోరోజు నిరసన**

నవతెలంగాణ-ఎడపల్లి/కోటగిరి


కోటగిరిలో ఊడుస్తూ నిరసన తెలుపుతున్న వీవోఏలు

ఇందిరా క్రాంతి పథం ఐకేపీ ఆధ్వర్యంలో 15ఏండ్లుగా క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాల బుక్కు కీపర్ గా, గ్రామ వివో ఏలుగా పనిచేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తమ సమస్యలను పరిష్కరించి డిమాండ్లను అమలు చేయాలని ఐకేపీ వీవోఎల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అధ్యక్షుడు పోశెట్టి మాట్లాడుతూ.. ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి పది లక్షలు సాధరణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించి గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీఓఏ ల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని అన్నారు. వీఓఏలతో ఆన్లైన్ పనులు చేయించకూడదన్నారు. వీఓఏలపై మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్ఎచ్‌జి, వీఓ లైవ్ మీటింగ్స్ రద్దు చేయాలని, అర్హులైన వీఓఏలను, సీసీలను ప్రమోషన్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్రప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కారం దిశగా ఆలోచించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్, మండల ఉపాధ్యక్షురాలు సాహెరా బాను, ప్రధాన కార్యదర్శి పోచమ్మ, కోశాధికారి గౌతమి, సహకార కార్యదర్శి, జంగం మంజుల (మధుకర్ గౌడ్) శోభ, మాధవి, కొమురవ్వ, శిరీష, లత, కుమ్మరిపుష్ప స్వప్న, సుజాత మండల విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: మండలంలోని మహిళా సంఘాలక వీవోఏలు కనీస వేతనం 18వేలు అమలు చేయాలని మండల మహిళా సమాఖ్య భవనం ముందు స్వచ్ఛ భారత్ చేసి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు సరిత, ఉపాధ్యక్షుడు సాయిలు, కార్యదర్శి రమేష్, కోశాధికారి సుమ, సహాయ కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ది రైతు వ్యతిరేక ప్రభుత్వం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


కలెక్టర్ కార్యాలయంవద్ద ధర్నా చేస్తున్న నాయకులు

కేసీఆర్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని కాలూర్ రోడ్లో ఉన్న పంట పొలాలను పరిశీలించి దుబ్బ జీజీ కాలేజీలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధనపాల్ సూర్యనారాయణ కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని అన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో రైతు సమస్యలు పట్టించుకోకుండా పక్క రాష్ట్రాల్లో తిరుగుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దించుదామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ పన్నాగం పన్నుతున్నారన్నారు. రైతు సర్కార్ అని చెప్పుకునే కేసీఆర్ మీడియాకు పరిమితం అవడం సిగ్గుచేటన్నారు కేంద్ర ప్రభుత్వం నుండి బార్దాన్, సుతిలీ, తాడిపత్రి, హమాలి చార్జీలు ఇస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం వాటి మీద కమిషన్లు తింటుందని ఆరోపణలు చేశారు. ఎనిమిది ఏళ్లలో పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు కుటుంబాన్నైనా ఆదుకున్నావా.. నిర్ణీత సమయంలో కొనుగోలు కేంద్రాలను తెరిచినట్లయితే సగం మంది రైతులకు నష్టం జరగకపోయేది కదా అని అన్నారు. కేంద్రాలు తెరవకపోవడంవల్లే కోతలను చాలామంది రైతులు నిలిపివేశారని, ప్రకృతి విపత్తుల కింద తెలంగాణకు కేంద్రం కేటాయించిన రూ.3వేల కోట్లు ఏమయ్యాయని, వేటికి ఖర్చు చేశారో ఆ వివరాలను వెల్లడించాలని అన్నారు. సీఎం కేసీఆర్... నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 10వేల చొప్పున పరిహారం ఇస్తానన్నడు కానీ ఇప్పటి వరకు నయాపైసా రైతులకు సాయం అందలేదని తెలిపారు. న్యాయం జరిగే వరకు బిజెపి అండగా ఉంటదని అన్నారు. ఈ సారీ నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు రూ.20వేలు తక్షణమే పరిహారం ఇవ్వాలని, లేదంటే ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎన్నిసార్లు వచ్చినా కలెక్టర్ అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజాసమస్యలు చెప్పడానికి వస్తే అధికారులు తప్పించుకుంటున్నారని ఆరోపణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రావాలని చాలా సేపు ధర్నా చేశారు. ఉన్నత అధికారులు వచ్చి జెసి చంద్రశేఖర్‌తో ఫోన్లో మాట్లాడించడంతో ధర్నా విరమింపజేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు నూతల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నాగొల్ల లక్ష్మీనారాయణ, భరత్ భూషణ్, సుదర్శన్ రెడ్డి, హరీష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది : ఎంపీపీ


ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు

నవతెలంగాణ-ఎడపల్లి

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మంగళ్ పాడ్ గ్రామ రైతు చిట్యాల నరేందర్‌కు చెందిన సుమారు 15 ఎకరాల ధాన్యం రాశులతోపాటు ఆరబెట్టిన వడ్లు వర్షానికి తడిసిపోయి మొలక వచ్చిందని రైతు నరేందర్ తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న ఎంపీపీ శ్రీనివాస్‌తోపాటు మంగల్‌పాడ్ గ్రామ శివారులో నరేందర్‌కు చెందిన దాన్యపురాసులతో పాటు ఆరబెట్టిన ధాన్యాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు పరిశీలించారు. అనంతరం ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడారు. అకాల వర్షానికి ధాన్యం తడిసిపోవడమే కాకుండా ఆరబెట్టిన మొలకలు రావడం బాధకర విషయం అన్నారు. అయినప్పటికీ రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలుచేసి రైతులను ఆదుకుంటుందని ఆయన ధైర్యం చెప్పారు. ఈ విషయాన్ని బోధన్ ఆర్డీవోతో ఫోన్ ద్వారా సమాచారం అందించగా ఆర్డీవో రాజేశ్వర్ సానుకూలంగా స్పందించి ధాన్యం కొనుగోలుచేసే విధంగా ఆదేశాలు జారీ చేస్తానని ఎంపీపీ శ్రీనివాస్‌కు హామీనిచ్చారు. బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమేర్, కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. మండలంలో సుమారు నాలుగువేల మంది రైతుల వడ్లు రోడ్లపై పంట పొలాల్లో కుప్పలు పోసుకోవడమే కాకుండా ఆరబెట్టడం ధాన్యం రాశులు తడిసిపోయాయని అన్నారు. బోధన్ ఎమ్మెల్యే ఎండి షకిల్ అమేర్ సానుకూలంగా స్పందించి మండలంలో తడిసిన ధాన్యం నివేదికలను అందజేయాలని అధికారులకు ఆదేశించినట్లు సమాచారం. ఆయన వెంట. ఎడపల్లి ఉప తాసిల్దర్ నారాయణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ భూపతి ప్రభు, ఎంపీటీసీల ఫోరం ఎడపల్లి మండల అధ్యక్షులు వెంకయ్య గారి రామిరెడ్డి, మంగల్ పహాడ్, ఎంపీటీసీ అరుగుల వనజ నాగరాజు, రైతులు గడ్డం గంగాధర్, గవ్వల అశోక్ ,సిరిగిరి చిన్న మల్లయ్య, బీ రయ్యి, దేగామ అబ్బయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.